
సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
గురువారం, జూన్ 20, 2024
డిజిటల్



- 14 రకాల పంటలకు మద్దతు ధరను పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- వరికి మద్దతు ధరను రూ.117 పెంచిన కేంద్రం
- పెంచిన ధరలను ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడి

న్యూ ఢిల్లీ : రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఖరీఫ్‌లో 14 రకాల పంటలకు మద్దతు ధరను పెంచుతూ కేంద్ర కేబినెట్ బుధవారం నిర్ణయం తీసుకుంది. వరికి మద్దతు ధరను రూ.117 పెంచింది. పత్తి, మొక్కజొన్న, రాగి, జొన్న సహా పద్నాలుగు రకాల పంటలకు మద్దతు ధరను పెంచింది. తాజా పెరుగుదలతో క్వింటాల్ ధాన్యం ధర రూ.2,300కు చేరుకుంది. పెంచిన ధరలను ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పెంచిన ధరలతో రైతులకు లాభం చేకూరుతుందన్నారు.



## రైతులకు మోదీ ప్రభుత్వం
# గుడ్ న్యూస్
### వరికి మద్దతు ధర పెంపు



- తొలిరోజే దాదాపు 10 గంటల పాటు సమీక్ష
- అధికారులకు మూడు నెలల టార్గెట్ ఫిక్స్!
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ అధికారులతో సమీక్ష
- గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మౌలిక వసతులు, మంచి నీటి కొరత సమస్యలపై దృష్టి
- వివిధ అంశాలపై యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని ఆదేశాలు
- మూడు నెలల్లో సమస్యల పరిష్కారం జరగాలన్న ఉపముఖ్యమంత్రి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తొలి రోజునే సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈరోజు ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో దాదాపు 10 గంటల పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, మంచినీటి కొరత రాకుండా చూడటంపై అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. తాను చెప్పిన అంశాలపై వెంటనే యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మూడు నెలల్లో ఈ సమస్యల పరిష్కారం జరగాలని టార్గెట్ ఫిక్స్ చేశారు. ఆ తర్వాత మరోసారి సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వద్దన్నారు. ఆ తర్వాత జనసేనానితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ సమావేశమయ్యారు. ఉదయం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ పవన్ కల్యాణ్ సంతకం చేశారు. గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణం దస్త్రంపై రెండో సంతకం చేశారు




# ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్



## విద్యార్థులకు నోట్స్ పంపిణీ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఏపీ డిప్యూటీ సీఎంగా పవర్ తీసుకున్న పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు ఇతర స్టేషనరీ పంపిణీ చేశారు. జనసేన నాయకులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ దినోత్సవ శుభ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని జనసేన నాయకులు మరియు జనసైనికులు పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు నోట్బుక్కు పెన్నులు ఇతర స్టేషనరీ సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని వారు నింపిన స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఓడ్నాల రామారావు, సాయి కృష్ణ, అనిల్, సాయికుమార్, హరీష్, అభినవ్ శ్రీయాన్, ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

## హత్నూరలో చెరువు కుంటలు కబ్జా

### పట్టించుకోని అధికారులు

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన హత్నూరలో తాళిము చెరువు హల్వా చెరువు పెద్ద చెరువు శిఖం భూమిని కొందరు వ్యక్తులు వారి స్వార్థం కోసం కబ్జా చేస్తూ కొనసాగిస్తున్నారు వీళ్లు చేసే ఈ పనుల వలన ఆయకట్టు రైతులను ఇబ్బందులు పెట్టడంతో చెరువుకుంటలో నీటి నిల్వ సామగ్నం తగ్గిపోవడం జరుగుతుందని రైతులు వాపోయారు. ఈ ప్రభుత్వ శిఖం భూములు అన్యక్రాంతం అవుతున్నాయని రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు రైతులు మాట్లాడుతూ ఈ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ భూములు చూడాలని వారు కోరారు. ఈ హత్నూర తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై హత్నూర ఇరిగేషన్ ఏఈని వివరణ కోరగా ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. ఈ వినతి పత్రం అందజేతలో దుర్గేశ్వర్ రెడ్డి నరేందర్ ఆంజనేయులు గడమీది కృష్ణ వెంకటేశం గౌడ్ శేఖర్ కృష్ణ కృష్ణ దుర్గేశ్వర్ రెడ్డి నరేందర్ ఆంజనేయులు కృష్ణ వెంకటేశం గౌడ్ శేఖర్ మత్స్యశాఖ కార్మికులు పాల్గొన్నారు.



www.telanganaprabha.com
గురువారం
20.06.2024
సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

షూటింగ్‌లో గాయపడిన

# ప్రియాంక చోప్రా

ప్రముఖ సినీ నటి ప్రియాంక చోప్రా షూటింగులో గాయపడ్డారు. ఆమె కీలక పాత్రలో నటిస్తోన్న 'ది బ్లఫ్' షూటింగ్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతోంది. షూటింగ్ సందర్భంగా తాను గాయపడ్డానని చెబుతూ సోషల్ మీడియా వేదికగా గాయానికి సంబంధించిన ఫొటోలను ఆమె షేర్ చేశారు. ఫొటోను చూస్తే ఆమె ముఖం, మెడపై గాయాలయినట్లుగా ఉంది. 'వృత్తి జీవితంలో ఎదురయ్యే ప్రమాదం' అంటూ ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రియాంక గాయపడటంతో చిత్ర బృందం షూటింగ్‌ను నిలిపివేసింది. అయితే, ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టత లేదు. ఆమెను సిడ్నీలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారు.





## ఘనంగా రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు పట్టణం లోని జువ్వాడి భవన్ లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి వేడుకల్ని ఘనంగా జరిపారు. అనంతరం పట్టణంలోని నిరాశ్రయు లకు చిట్ మెల్లి రంజిత్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు నయిం, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మేకల నరసయ్య, నజ్జు, కౌన్సిలర్ ఎం డి అన్వర్, ఏఆర్ అక్బర్, సోగ్రాభి, మైనారిటీ సెల్ అధ్యక్షులు రజియుద్దీన్, ఎంబెరి సత్యనారా యణ, తెడ్డు విజయ్ కుమార్, ఎడ్ల రమేష్, రియాజ్, పోగుల భూమయ్య, చింత అశోక్, జాగిలం భాస్కర్, చింత రూపలత, కాశిరెడ్డి, పోతుగంటి శంకర్, ముల్క ప్రసాద్, చిట్యాల సంతోష్, జక్కుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మహానంది అవార్డు గ్రహీతకు సన్మానం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)** ఇటీవల అనుమ కొండ లో జరిగిన తెలుగు సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్ జాతీయ నంది పురస్కారం పొందిన తోడేటీ సత్యం ముదిరాజును సన్మానించిన పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత కోసం జాతి అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి సత్యం ముదిరాజ్ అని అన్నారు. ఆయనకు ఆయనకు తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్ జాతీయ నంది పురస్కారం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముదిరాజు జాతికి సంబంధించిన ఒక వ్యక్తి ఇంతటి స్థాయికి ఎదగడం ఉన్న ఊరికి కన్నతల్లికి జాతికి అభివృద్ధి తోడ్పడే వ్యక్తులు ఉన్నత స్థాయికి ఎద గాలని మన జాతికి కూడా ఎంతో విలువ నిచ్చే అంశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అశోక్ రెడ్డి, శ్రీను ముదిరాజ్, విగ్నేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోగు లపాటి కృష్ణమోహన్ అభిప్రాయప డ్డారు. ఇటీవల సైబర్ నేరాలు హెచ్చు మీరుతున్నాయని, క్షణాల్లో డబ్బులు మాయమైపోతున్నాయని, అమాయక ప్రజలు పెద్ద మొత్తంలో ఆర్థికంగా నష్ట పోతున్నారని గోగులపాటి కృష్ణమో హన్ ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలను అరికట్టడం అసాధ్యమని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం, జాగ్రత్తలు పాటించడం ద్వారానే సైబర్ నేరాలను నివారించవచ్చని ఆయన అన్నారు. అయితే కొన్ని వ్యాపార సంస్థల్లో ముఖ్యంగా హోటల్స్, హాస్టల్స్, హాస్పిటల్స్, పబ్స్, రెస్టారెంట్స్ ఎడ్యుకేషనల్ యూనివర్సి టీస్, షాపింగ్ మాల్స్ లాంటి ప్రధాన వ్యాపార కేంద్రాలలో వినియోగదారు లను ఆకర్షించేందుకు ఉచిత వైఫై అందజేస్తుంటారని, ఇలాంటి చోట్ల నుండి సైబర్ నేరాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఇలాంటి ఫ్రీ వైఫై జోన్లలో ఓకే పాస్వర్డ్ యూసర్ నేమ్ ను ఎక్కువమంది ఉపయోగిం చడం వలన ఏ పరికరాన్ని ఎవరు ఉప యోగిస్తున్నారో అని కచ్చితంగా తెలు సుకునే అవకాశం ఉండదని, సైబర్ నేరగాల్లను త్వరితగతిన గుర్తించడానికి అవకాశం ఉండదని కృష్ణమోహన్ తెలిపారు. ఇలాంటి ఫ్రీ వైఫై అందజేసే వ్యాపార సంస్థలు ఐకాన్ వేవ్, ఐకాన్ వైఫై లాంటి బ్యాండ్ విడ్త్ మేనేజ్మెంట్ సేఫ్టీ అప్లికేషన్లను ఉపయోగించినట్ట యితే ప్రతి యూజర్కు అతేంటికేషన్, ఆతరైజేషన్, ఎకౌంటబిలిటీ ఉంటుందని, దాని ద్వారా నేరాలు జరి గినప్పుడు వెంటనే గుర్తించే అవకాశం, కాల్ లాగ్స్ స్టోరేజ్ మొదలగు సదుపా యాలు ఉంటాయని, సైబర్ పోలీసులు కూడా సైబర్ నేరగాళ్ళను తొందరగా గుర్తించి పట్టుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అపరిచితుల ఫోన్ కాల్స్ ను ఎత్తకపోవడం, అపరిచితులకు అకౌంట్ వివరాలు చెప్పకపోవడం, సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన లింకుల జోలికి వెళ్లకపోవడం లాంటి జాగ్రత్తలు పాటిస్తే సైబర్ నేరాల భారిన పడకుండా ఉంటామని ఆయన అన్నారు. సైబర్ నేరాలకు నియంత్రిం చలేకున్నా, వాటిపట్ల ప్రజలను జాగృతం చేసినట్లయితే వాటి బారిన పడకుండా కాపాడుకునేలా చేయాలని వెల్లడించారు.



## ప్రజలకు అండగా కొలన్ హన్మంత్‌రెడ్డి

### సమస్య ఉందని వస్తే వెంటనే పరిష్కరిస్తున్న ప్రజా నాయకుడు కొలన్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)** : బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణేష్ నగర్ చెందిన రవికుమార్ కుమార్తె ప్రస్తుతి గత కొన్ని రోజులుగా టర్నర్ సిండ్రోమ్ అనారో గ్యంతో బాధపడుతు నిజాం హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేకపోవ టంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచా ర్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,10,000/– ల సీఎం సహా యనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయిం చారు. రూ.2,10,000/– (రెండు లక్షల పది వేల రూపాయలు) సీఎంఆర్ఎఫ్ ఎల్ వో సి మంజూరి పత్రాలను రవికుమార్ కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అంద జేశారు. ఈ కార్యక్రమంలో బి – బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ మున్సిప ల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియ ర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, గణేష్, నర్సింగ్ రావు, ప్రస న్న కుమార్, నరేష్, అమీర్ అలీ, స్వాతి, శ్రీలత ముదిరాజ్, ఫారీన్ ఖాన్ పాల్గొన్నారు.



## అభ్యర్థులకు సన్మానం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు అభి నందన సి ప్రభాకర్ గ్రంథాలయం మెమోరియల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సంపాదించిన విద్యార్థుల ప్రతిభను వెలుగు తీసి ఉద్యోగం సంపాదించి వారికి మంచి అభివృద్ధికి దోహదపడ్డారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్న అనిల్, గ్రంథాలయం కమిటీ గౌరవాధ్యక్షులు చెన్న విశ్వనాథం, అధ్యక్షులు రాస భూమయ్య, ఉపాధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శి గోడికె రాజు, గంగామణి, గ్రంథాలయం ఫౌండర్ మహమ్మద్ మౌలానా, చింత భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు ఉద్యోగం సంపా దించిన విద్యార్థులు నారవేణి వేణు, కుందారపు విజయ్, జిందం అజయ్ కుమార్, వడ్లకొండ సంజయ్ కుమార్, వీరందరికీ సన్మానం చేశారు.

## పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ ప్రభుత్వ పాఠశాలలో డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ బుధవారం పాఠ్యపుస్త కాలు, స్కూల్ యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థు లకు సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాం క్షించారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, బిఆర్ఎస్ యువజన నాయకుడు కొలుకుల జైహింద్, మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, బ్రహ్మచారి, అజాం, పాపిరెడ్డి, జగన్ ముదిరాజ్, విటల్ ముదిరాజ్, దాసు, ప్రభాకర్, ఖలీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## పిల్లలకు టీ షర్ట్స్ పంపిణీ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త నీలి కాశీనాథ్ జన్మదిన సందర్భంగా తక్కలపల్లి ప్రభుత్వ పాఠశాల పిల్లలకు స్పోర్ట్స్ టి షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నీలి కాశీనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కే శ్రీహరి చొరవతో ఈ యొక్క జన్మదిన వేడుక సందర్భంగా పాఠశాలలోని పిల్లల మధ్యన జరు పుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, పిల్లలకు నా తరపునుండి చిరు కానుకగా టీ షర్ట్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ ముందు ముందు పాఠశాల ఎదుగుదలకు విద్యార్థులు బావి భారత పౌరులుగా ఎదగడానికి నా వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఏ హెచ్ ఈ ఏ డి వైస్ ప్రెసిడెంట్ నీలి సుజిత్ , తూమ్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.